కొప్పుల గెలుపు కోసం.. కదిలిన గులాబీ దళం

- ఊరూరా ముమ్మర ప్రచారం
- వెల్గటూర్ మండలంలో కొప్పుల సతీమణి స్నేహలత..
- కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి

వెల్గటూర్: చెగ్యాంలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న కొప్పుల స్నేహలత

వెల్గటూర్, ఏప్రిల్ 29: పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని చెగ్యాం, తాళ్లకొత్తపేట, ఎండపల్లి మండలంలోని అంబారిపేటల్లో ఆయన సతీమణి కొప్పుల స్నేహలత, స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ముమ్మర ప్రచారం చేశారు. ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే గా, మంత్రిగా కొప్పుల ఈశ్వర్ ఈ ప్రాంత అభివృద్ధికి విశేష కృషి చేశారని చెప్పారు. ప్రజలు ఆలోచించి కారు గుర్తుపై ఓటేయాలని కోరారు. ఆమె వెంట ఎంపీపీ కనమల్ల లక్ష్మీ లింగయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ పత్తిపాక వెంకటేశ్, అల్లం దేవమ్మ, బీఆర్ఎస్ ఎండపల్లి మండలాధ్యక్షుడు సింహాచలం జగన్, ఎం పీటీసీ గాజుల మల్లేశం, పార్టీ ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొప్పుల సురేశ్, మాజీ సర్పంచులు రామిల్ల లావణ్యా సునీల్, ద్యావనపెల్లి లక్ష్మీ ఎల్లయ్య, మూగల సత్యం, పెద్దూరి భరత్, ద్యావనపెల్లి సుధాకర్, కొల చరణ్, గాజుల భానిశ్, బాలసాని రవి, కుశనపెల్లి రవి, కుశనపెల్లి రాజమణి, ఒల్లాల విజయలక్ష్మి, కాల్వ శిరీష, రంగు భూమయ్య, దస్తగిరి, ఇప్పల రాజ్‌కుమార్, దుర్గం కృష్ణ, ఆరెల్లి బాబరాజ్, ఆరెల్లి మహేశ్, అల్లంల పద్మ, రాంరెడ్డి, శ్రీను, మాదాసు రమేశ్, కునమల్ల లింగయ్య, స్వామి పాల్గొన్నారు.

ధర్మపురి: ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ చేస్తున్న రాజమ్మ

మహిళా విభాగం ఆధ్వర్యంలో

ధర్మపురి,ఏప్రిల్29: ధర్మపురి మండలం తిమ్మాపూర్‌లో సోమవారం బీఆర్ఎస్ పెద్దపెల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా బీఆర్ఎస్ మహిళా విభాగం నేతమొ కనపల్లి రాజమ్మ మహిళలతో కలిసి ప్రచా రం నిర్వహించారు. గ్రామ శివారులోని గం డి వద్ద పని చేస్తున్న ఉపాధి కూలీలతో మా ట్లాడారు. ధర్మపురి నియోజకవర్గంలో మం త్రిగా కొప్పుల ఈశ్వర్ గతంలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఆయనను గెలిపించుకుందామన్నారు. అనంతరం 400 మంది ఉపాధి కూలీకు మజ్జిగ పంపిణీ చేశారు.

రెండు గ్రామాల్లో ..

పెగడపల్లి, ఏప్రిల్ 29: మండలంలోని ఏడుమోటలపల్లి, ఏడుమోటలపల్లి తండా గ్రామాల్లో సోమవారం పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా, పార్టీ నాయకులు ఇంటిం టా ప్రచారం చేపట్టారు. కారుగుర్తుకు ఓ టేసి ఎంపీగా ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గె లిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు లోకమల్లారెడ్డి, కార్యదర్శి బండి వెంకన్న, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగావత్ తిరుపతినాయక్, గోలి సురేందర్‌రెడ్డి, ఉప్పుగండ్ల న రేందర్‌రెడ్డి, నారెడ్డి రాజిరెడ్డి, కోరుకంటి రా జేశ్వర్‌రావు, మాదారపు కరుణాకర్‌రావు, బొమ్మెన స్వా మి, నాగుల రాజశేఖర్, హరిలాల్‌నాయక్ తదితరులు ఉన్నారు.

పెగడపల్లి: ఏడుమోటలపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

జగిత్యాలలో రూ.5 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ హెడ్ కానిస్టేబుల్ మనోహర్

ఏసీబీ వలలో ఖాకీ

- నాన్ బెయిలబుల్ వారంటీ జారీలో లాలూచీ
- రూ.5 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన హెడ్ కానిస్టేబుల్

జగిత్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 29 : నాన్ బెయిలబుల్ వారంట్ జారీలో ఓ బాధితుడి వద్ద నుంచి డబ్బులు తీసుకుంటుండగా జగిత్యాల పట్టణంలో హెడ్ కానిస్టేబుల్‌ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ వీవీ రమణమూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల పట్టణానికి చెందిన తిరుపతి అనే వ్యక్తిపై భూ వివాదంలో కేసు నమోదైంది. కేసు ఉండగానే తిరుపతి నాలుగు నెలల క్రితం దుబాయి వెళ్లాడు. కోర్టు పేషీలకు తిరుపతి హాజరుకాకపోవడంతో కోర్టు తిరుపతిపై ఎన్ బీడబ్ల్యూ జారీ చేసింది. జగిత్యాల సబ్ డివిజన్ పరిధిలో నాన్ బెయిలబుల్ వారంట్లను జారీ చేసేందుకు జగిత్యాల డీఎస్పీ ఒక ప్రత్యేక టీంను ఏర్పాటు చేశాడు. ఈ టీంకు బీర్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్ మనోహర్ టీం హెడ్‌గా వ్యవహరిస్తున్నాడు. తిరుపతిపై ఉన్న వారంట్ విషయమై జగిత్యాల పట్టణంలోనే ఉంటున్న తిరుపతి మామ కట్కం గంగాధర్‌ను హెడ్ కానిస్టేబుల్ మనోహర్ సంప్రదించాడు. ''తిరుపతి దుబాయ్‌లో ఉన్నాడు.. డబ్బులిస్తే వారంటు ఇవ్వం.. లేకపోతే వారంట్ జారీ చేస్తం.. తిరుపతి దుబాయ్ నుంచి రాకపోతే మీకు ఇబ్బందులు సృష్టిస్తాం'' అని బెదిరించాడు. భయపడిన గంగాధర్ దుబాయ్‌లో ఉంటున్న అల్లుడు తిరుపతికి తెలుపడంతో తిరుపతి దుబాయ్ నుంచి నేరుగా హెడ్ కానిస్టేబుల్ మనోహర్‌కు ఈ నెల 16న ఫోన్ పే ద్వారా రూ.5 వేలు పంపాడు. అయినప్పటికీ ఇంకా డబ్బులు కావాలని హెడ్‌కానిస్టేబుల్ మనోహర్ గంగాధర్, తిరుపతిని బెదిరించడంతో తిరుపతి ఇ-మెయిల్ ద్వారా ఏసీబీ డీజీకి ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు జగిత్యాల పట్టణంలోని ధర్మపురి రోడ్ వైపు గల రాజీవ్ చౌక్‌లో గంగాధర్ నుంచి రూ.5 వేలు డబ్బులు తీసుకుంటున్న సమయంలో హెడ్ కానిస్టేబుల్ మనోహర్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ తెలిపారు. అతడిని అరెస్ట్ చేసి ఏసీబీ స్పెషల్ కోర్టులో హాజరుపరుస్తామన్నారు. ఈ దాడిలో ఏసీబీ ఇన్స్పెక్టర్లు కృష్ణకుమార్, తిరుపతి, ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు.

బాజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- ఎమ్మెల్సీ ఎల్ రమణ
- ఎమ్మెల్యే డాక్టర్ కే సంజయ్‌తో కలిసి ఎన్నికల ప్రచారం

మెట్‌పల్లి: దుకాణదారుడిని ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే సంజయ్

మెట్‌పల్లి,ఏప్రిల్29: నిజామాబాద్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ ఎల్ రమణ ఓటర్లకు పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం మెట్‌పల్లిలో స్థానిక ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ తో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఇం టింటికీ వెళ్లి కరపత్రాలు పంచుతూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ప్రజా సం క్షేమం, అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ప్రత్యేకతను సంతరించుకున్నదన్నారు. బీజేపీ, కాంగ్రెస్ అబద్ధపు హామీలతో ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నిస్తున్నాయని మండిపడ్డారు. ఆ రెండు పా ర్టీల మాటలను నమ్మి మోసపోవద్దని కోరారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయని కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఓట్లడుగుతారని విమర్శించారు. తెలంగాణ ప్రజల గొంతుకను పార్లమెంట్‌లో వినిపించేందుకు బీఆర్ఎస్ ఎంపీ అ భ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తిచేశారు. ప దేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఏనాడు కరెంట్ పోలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మళ్లీ కరెంటు కష్టాలు మొదలయ్యాయని ఆరోపించారు. నిరంతరం ప్రజా సంక్షే మం, అభివృద్ధి కోసం పాటుపడే బాజిరెడ్డిని ఎంపీగా గెలిపించాలని అంతకు ముందు పట్టణంలోని జాతీయ రహదారికి ఇరువైపుల ఉన్న వ్యాపార దుకాణా లు, హోటళ్లు, కూరగాయల మార్కెట్‌లో వ్యాపారులు, ప్రజలను కలిసి కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షురాలు రాణవేని సుజాత, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రావు, నాయకులు లింగంపల్లి సంజీ వ్, గాజె చిన్నరాజరెడ్డి, ఒజ్జెల బుచ్చిరెడ్డి, రాయల్, లంక గంగాధర్, బర్ల రమేశ్, అంగడి పురుషోత్తం, ద్యావనపల్లి రాజారాం, బీమనాతి సత్యనారాయణ, మొరపు తేజ, జక్కని బాబు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 29: బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని యూసుఫ్‌నగర్, అయిలాపూర్, కల్లూరు గ్రామాల్లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కేసీఆర్ స ర్కారు అమలు చేసిన సంక్షే మ పథకాలను ఇం టింటికీ వెళ్లి వివరించాలని సూచించారు. రేవంత్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రా జేశ్, ఎంపీపీ తోట నారాయణ, ఆర్బీఎస్ మాజీ అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, సహకార సంఘం అధ్యక్షుడు గడ్డం ఆదిరెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బండి నరేశ్, చంద్రశేఖర్, గంగాధర్ ఉన్నారు.

కోరుట్ల రూరల్: యువకులతో మాట్లాడుతున్న విద్యాసాగర్‌రావు

ముమ్మరంగా..

సారంగాపూర్, ఏప్రిల్29: మండలంలోని బట్టపల్లి, పోతారం, సారంగాపూర్ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు సోమవారం ముమ్మర ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కేసీఆర్ సర్కారు అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. నిజామాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపుతోనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. జాతీయ పార్టీలను నమ్ముకుంటే ఒరిగేదీ మీ ఉండదని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో రైతులు, ప్రజలు సంతోషంగా లేరన్నారు. రైతులకు రైతుబంధు పెంచుతామని, బోనస్ ఇస్తామని మోసం చేసిందన్నారు. ప్రజలు ఆలోచించి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ప్రచారంలో జడ్పీటీసీ మేడిపెల్లి మనోహర్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు గుర్రాల రాజేందర్‌రెడ్డి, నేతలు జోగినిపెల్లి సుధాకర్‌రావు, ఢిల్లి రామారావు, నర్సింహారెడ్డి, సాయిలు, గంగారెడ్డి, కోల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆశీర్వాద్ బ్రాండ్ పేరిట నకిలీ పైపులు

- జిల్లా కేంద్రంలో రెండు దుకాల్లో కంపెనీ ప్రతినిధుల తనిఖీలు
- 50కిపైగా పైపులు స్వాధీనం
- పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు.. కేసు నమోదు

జగిత్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 29 : ఆశీర్వాద్ ప్లంబింగ్ పైపుల మాటున సాగుతున్న నకిలీ పైపుల విక్రయాలను కంపెనీ ప్రతినిధులు సోమవారం బట్టబయలు చేశారు. బ్రాండ్ పేరిట వినియోగదారులకు నకిలీ పైపులు అంటగడుతున్నట్టు గుర్తించి, రెండు షాపుల యజమానులపై జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేశారు. ఆశీర్వాద్ కంపెనీకి సంబంధించి క్వాలిటీ తనిఖీ ఏజెన్సీ లీగల్ టీం సభ్యులు సోమవారం జగిత్యాలలోని జై హన్మాన్ శానిటరీ అండ్ ప్లంబింగ్, శివశక్తి దుకాణాల్లో తనిఖీలు చేశారు. దుకాణంలో ఉన్న పైపులపై ఉన్న బార్ కోడ్ పరిశీలించారు. అందులో పలు పైపులు నకిలీవని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఆశీర్వాద్ బ్రాండ్ పేరిట నకిలీ పైపులను విక్రయిస్తున్నారని ఫీల్డ్ ఆఫీసర్ పుగాలం గణపతి జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఆ రెండు దుకాణాలపై కేసు నమోదు చేసినట్లు జగిత్యాల టౌన్ ఎస్ఐ నరేశ్ తెలిపారు. ఫీల్డ్ ఆఫీసర్ గణపతి మాట్లాడుతూ, ఆశీర్వాద్ బ్రాండ్ పేరిట నకిలీ పైపులు విక్రయిస్తున్నట్టు ఫిర్యాదులు వచ్చాయని, ఈ నేపథ్యంలో థర్డ్‌పార్టీతో పలు దుకాణాల్లో ఆశీర్వాద్ పైపులు కొనుగోలు చేయించి వాటిని పరిశీలించామని, అందులో నకిలీ పైపులు ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. నకిలీ పైపులు విక్రయించిన విషయాన్ని గుర్తించి సోమవారం రెండు దుకాణాల్లో తనిఖీలు చేశామని, జై హన్మాన్ దుకాణంలో ఐదు పైపులు, శివశక్తి దుకాణంలో 50 మేర నకిలీ పైపులను గుర్తించామని చెప్పారు.

జగిత్యాల జిల్లా కేంద్రంలోని షాపుల్లో తనిఖీ చేస్తున్న పోలీసులు, ఆశీర్వాద్ కంపెనీ ప్రతినిధులు

వీరయ్య మరణం విచారకరం

- మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు

మాట్లాడుతున్న విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 29: మేడిపల్లి మాజీ సర్పంచ్ ముగ్గు వీరయ్య మరణం విచారకరమని, గ్రామానికి, బీజేపీకి తీరని లోటని మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమేని విద్యాసాగర్‌రావు అన్నారు. సోమవారం మేడిపల్లిలో నిర్వహించిన సంతాపసభలో విద్యాసాగర్‌రావు వీరయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాగవతుల కుల గుర్తింపు కోసం, మేడిపల్లి గ్రామాభివృద్ధికి వీరయ్య విశేష కృషి చేశారని కొనియాడారు. ఆయన సర్పంచుగా పంచాయతీ భవనం, రక్షిత మంచినీటి ట్యాంకు, రెండు ఆలయాలు నిర్మించారని గుర్తుచేశారు. ఇక్కడ బీజేపీ నాయకులు సత్యనారాయణరావు, ఇల్లెందుల శ్రీనివాస్, ఏలేటి ముత్తయ్యరెడ్డి, మారంపెల్లి శ్రీనివాస్, ఇల్లెందుల కృష్ణమాచారి, గడ్డం రాజరెడ్డి, బద్దం గంగాధర్, పీసు రాజేందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు నల్ల విఠల్, గడ్డం రాజరెడ్డి పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

విజేత జట్టుకు ట్రోఫీని బహూకరిస్తున్న నిర్వాహకులు

మేడిపల్లి, ఏప్రిల్ 29: క్రీడలతో మానసికోల్లాసంతోపాటు స్నేహభావం పెంపొందుతుందని స్పాన్సర్లు సురకంటి ప్రతాప్‌రెడ్డి, జగన్ అన్నారు. మేడిపల్లిలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా విన్నర్‌గా మల్యాల మండల జట్టు, రన్నరప్‌గా మేడిపల్లి మండల జట్టు నిలిచాయి. విన్నర్‌గా నిలిచిన మల్యాల మండల జట్టుకు రూ 22,222 తోపాటు కప్, రన్నరప్‌గా నిలిచిన మేడిపల్లి మండల జట్టుకు రూ 11,111 అందజేశారు. మ్యాన్ ఆఫ్ ది సీరీస్ మల్యాల క్రీడాకారుడు శశి, బెస్ట్ బౌలర్, ఫైనల్ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ మల్యాల క్రీడాకారుడు కెన్నీ, బెస్ట్ బ్యాట్‌మెన్‌గా మేడిపల్లి క్రీడాకారుడు తిరుపతి అవార్డు అందుకున్నారు. క్రీడాకారులు, స్పాన్సర్లను గ్రామస్తులు, క్రీడాకారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గోస్కి మధుసూధన్, నాయకులు చేపూరి నాగరాజు పాల్గొన్నారు.

జీవన్‌రెడ్డి.. తులం బంగారం ఏమైంది?

- నిజామాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్

మాట్లాడుతున్న ధర్మపురి అర్వింద్

జగిత్యాల, ఏప్రిల్ 28 (నమస్తే తెలంగాణ) : కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కల్యాణలక్ష్మి పథకంతోపాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, నిజామాబాద్ కాంగ్రెస్ ఎం పీ అభ్యర్థి తాటిపర్తి జీవన్‌రెడ్డి హామీ ఇచ్చారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఐదు నెలలు దాటినా కల్యాణలక్ష్మి, తులం బంగారం ఎందుకు ఇవ్వడం లేదని బీజేపీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ ప్రశ్నించారు. జగిత్యాల జిల్లాలోని రాయికల్ మండలం మైతాపూర్, బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామాల్లో సోమవా రం కార్నర్ మీటింగ్‌లో పాల్గొని ప్రసంగించారు. జీవన్‌రెడ్డి 15వసారి ఎలక్షన్లో నిలబడుతున్నారని, 45 ఏండ్లుగా ఎలక్షన్లలో కొట్లాడుతూనే ఉన్నారని గుర్తు చేశా రు. ఎప్పుడు పోటీ చేసినా ఇవే తన ఆఖరి ఎన్నికలు అంటూ వ్యాఖ్యానించి ప్రజలను మభ్యపెడుతూ వస్తున్నారని ధ్వజమెత్తారు. జీవన్‌రెడ్డి ఎమ్మెల్సీ పదవి ఇం కా రెండేళ్లు ఉన్నప్పటికీ ఎంపీ కోసం పో టీ చేస్తున్నారని తెలిపారు. నలభై ఏండ్లు గా ప్రజా జీవితంలో ఉన్న జీవన్‌రెడ్డి గల్ఫ్ కార్మికుల గురించి ఎందుకు పట్టించుకోలేదని, ఇప్పుడే గల్ఫ్ కార్మికులు గుర్తుకు వచ్చారా? అని ప్రశ్నించారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ, జీవన్‌రెడ్డి చెప్పే మాటలను నమ్మవద్దని కోరారు. సమావేశాల్లో బీజేపీ నాయకులు సత్యనారాయణ రావు, బోగ శ్రావణి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

కోరుట్ల, ఏప్రిల్ 29: పట్టణానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ చెన్న కల్యాణి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు సోమవారం సీడీపీవో తిరుమలాదేవి ఆమె కుటుంబసభ్యులను పరామర్శించారు. అంతిమ సంస్కారాల కోసం ఐసీడీఎస్ నుంచి మంజూరైన రూ. 20 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. అంగన్‌వాడీ సూపర్ వైజర్ ప్రేమలత, సాయిశ్వరి ఉన్నారు.

మే డే పోస్టర్ ఆవిష్కరణ

పెగడపల్లి , ఏప్రిల్ 29: పెగడపల్లిలో ఏఐటీయూసీ నాయకులు మేడ్ వాల్ పోస్టర్‌ను ఆ సంఘం జిల్లా నాయకుడు ఇరుగురాల భూమేశ్వర్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భూమేశ్వర్ మాట్లాడుతూ మే 1న 138వ కార్మిక దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇక్కడ సంఘం నాయకులు ప్రవీణ్, రాము, రమేశ్, అంజయ్య, సంజీవ్, రాజయ్య, చంద్రయ్య, శంకర్, లచ్చయ్య, నర్సయ్య తదితరులు ఉన్నారు.

జిందాల్ స్కాలర్‌షిప్‌ల పంపిణీ

చెక్కులు పంపిణీ చేస్తున్న కరస్పాండెంట్ శ్రీనివాస్

మెట్‌పల్లి, ఏప్రిల్ 29: మెట్‌పల్లిలోని జ్ఞానోదయ డిగ్రీ, పీజీ కాలేజీ విద్యార్థులకు జిందాల్ కంపెనీ నుంచి మంజూరైన స్కాలర్‌షిప్‌ల చెక్కులను సోమవారం కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ పంపిణీ చేశారు. 14 మందికి రూ. 8,100 చొప్పు న జిందాల్ ఉపకార వేతనాలను మంజూ రు చేసినట్లు తెలిపారు. అలాగే సంతూర్ కంపెనీ వారు రూ. 2400 చొప్పున 24 మందికి ఉపకార వేతనాల ను మం జూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమం లో డైరెక్టర్లు వేణుగోపాల్, బండారి కమలాకర్‌రావు, ప్రిన్సిపాల్ కేవీ సంతో ష్, వైస్‌ప్రిన్సిపాల్ రాజు పాల్గొన్నారు.

వినోద్ విజయం కోసం ముమ్మర ప్రచారం

కొడిమ్యాల : బొల్లెన్‌చెరువులో వృద్ధుడిని ఓటడుగుతున్న నాయకులు

కొడిమ్యాల, ఏప్రిల్ 29: కరీంనగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా స్థానిక బీఆర్ఎస్ నాయకులు ముమ్మర ప్రచారం చేశారు. మండలంలోని బొల్లెన్‌చెరువులో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశంగౌడ్, హిమ్మత్‌రా వుపేట మాజీ సర్పంచ్ పునుగోటి కృష్ణారావు స్థానిక నేతలతో కలిసి ప్రచారం చేశారు. గౌరాపూర్, చెప్యాల, తిప్పాయిపల్లి, రామ్‌సాగర్, నమిలకొండల్లో నాయకులు ఓట్లడి గారు. ఇక్కడ తిర్మలాపూర్ సింగిల్ విండో చైర్మ న్ పొలు రాజేందర్, నీలగిరి విద్యాసాగర్‌రావు, గడ్డం లక్ష్మారెడ్డి, కాయిత రాజు, చల్ల లక్ష్మణ్, ఉన్నారు.

గంభీర్‌పూర్‌లో ..

కథలాపూర్, ఏప్రిల్ 29: మండలంలోని గంభీర్‌పూర్‌లో బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఇంటింటా ప్రచారం చేశారు. కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను గెలిపిస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ నేత మోసపూరిత హామీలను ప్రజలు నమ్మవద్దన్నారు. మే 13 జరిగే పార్లమెంట్ ఎన్నిక ల్లో కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తిచేశారు. మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్, లోక బాపురెడ్డి, ఎంపీపీ జవ్వాజి రేవతి, నా యకులు కల్లెడ శంకర్ పాల్గొన్నారు.

ఉదయం కాంగ్రెస్.. సాయంత్రం బీజేపీ

- పోటాపోటీగా కండువాలు కప్పిన జాతీయ పార్టీ నేతలు
- కొండ్రికర్ల మాజీ ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్ ఇంట్లో విచిత్రం

ఉదయం: జువ్వాడితో ఆకుల శ్రీనివాస్

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 29: ఎన్నికల వేళ పార్టీల కండువాలు మార్చే నాయకులను చూశాం.. కానీ, ఓ మాజీ ప్రజాప్రతినిధి పార్టీలో చేర్చుకునేందుకు ఏకంగా జాతీయ పార్టీల నేతలే పోటాపోటీగా కండువాలు కప్పారు. ఏకంగా ఆ నాయకుడి ఇంటికెళ్లి ఉదయం కాంగ్రెస్ నేతలు కండువా కప్పగా, సాయంత్రం బీజేపీ నాయకులు కాషాయ కండువా కప్పడం చర్చనీయాంశమైంది. మెట్‌పల్లి మండలం కొండ్రికర్ల మాజీ ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్ కొంతకాలం నుంచి బీజేపీలో కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు కొండ్రికర్లలోని శ్రీనివాస్ ఇంటికెళ్లి కండువా కప్పి హస్తం గూటికి ఆహ్వానించారు. విషయం తెలుసుకున్న బీజేపీ మండలాధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి సాయంత్రం శ్రీనివాస్ ఇంటికెళ్లారు. బీజేపీ కండువా కప్పి కమలం గూటికి తిరిగి ఆహ్వానించారు.

సాయంత్రం: కాషాయ కండువా కప్పిన నేతలు

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

మల్లాపూర్, ఏప్రిల్ 29: గ్రామాల్లో ఐకేపీ సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్ల ప్రక్రియలో వేగం పెంచాలని జిల్లా ప్రా జెక్ట్ మేనేజర్ మల్లేశం నిర్వాహకులకు సూచించారు. సోమవారం మండలంలోని రాఘవపేట, మొగిలిపేట, ఓబులాపూర్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. త్వరగతిన ధాన్యం సంచులను రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ఇక్కడ ఏపీఎం దేవరాజ్ ఉన్నారు.

నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలి

ధర్మపురి, ఏప్రిల్ 29: వానకాలం సీజన్ మొదలవుతున్న నేపథ్యంలో రైతులకు కావాల్సిన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని డీఏవో వాణి సూచించారు. సోమవారం ధర్మపురి మండలం నర్సయ్యపల్లి రైతువేదిక వద్ద నియోజకవర్గంలోని ధర్మపురి, గొల్లపెల్లి, పెగడపల్లి, బుగ్గారం, వెల్గటూర్ మండలాలకు చెందిన ఫర్టిలైజర్ షాపు డీలర్లకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డీలర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అలాగే లైసెన్సుల రెన్యువల్, ఈపోస్ మిషన్ల పని తీరు గురించి, బిల్లు బుక్కులు, స్టాక్ రిజిస్టర్లు , గోదాముల నిర్వహణ గురించి వివరించారు. అనంతరం మార్కెట్ యార్డులో ఏర్పా టు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఇక్కడ ధర్మపురి వ్యవసాయ డివిజన్ వ్యవసాయ సహాయ సం చాలకులు సీహెచ్ రామ్‌చందర్, ఏఈవోలు ఫర్టిలైజర్ డీలర్లు ఉన్నారు.

ఇంటర్‌లో సత్తా చాటిన విద్యార్థినికి సన్మానం

మెట్‌పల్లి,ఏప్రిల్29: ఇంటర్ ఫస్టియర్‌లో 470 మార్కులకు 466 మార్కు లు సాధించి సత్